ప్రజాశక్తి
శుక్రవారం 27 సెప్టెంబర్ 2024
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు



నిబంధనల మేరకు నిర్మాణాలు చేపట్టాలి : కమిషనర్

ప్రజాశక్తి-నెల్లూరు

నగర పాలక సంస్థ పట్టణ ప్రణాళికా విభాగం నిర్దేశించి మేరకు మాత్రమే నిర్మాణాలు చేపట్టాలని, అందుకు విరుద్ధంగా నిర్మాణాలను ప్రారంభ స్థాయిలోనే గుర్తించి నిలిపివేయాలని కమిషనర్ సూర్యతేజ అధికారులను ఆదేశించారు. గురువారం పొదలకూరు నిర్మాణ పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక మాగుంట లే అవుట్, ముత్యాల పాలెం తదితర ప్రాంతాల్లో ఆయన పర్యటించారు. స్థానికంగా జరుగుతున్న ఒక భవన నిర్మాణాన్ని కమిషనర్ పరిశీలించి నిర్మాణ అనుమతులను తనిఖీ చేశారు. అనంతరం మాగుంట లే అవుట్ లోని కష్టపట్నం పోర్టు నిర్వహణలోని పార్కును సందర్శించి వసతులను పరిశీలించారు.

నిర్మాణ దశలో ఉన్న భవనాన్ని పరిశీలిస్తున్న కమిషనర్

బాలును నెల్లూరీయులు మరిచారా..!

ప్రఖ్యాత గాయకుడికి గుర్తింపేది..? - సింహపురికి ఖ్యాతి తీసుకొచ్చారు..

దేశం గర్వించదగ్గ దిగ్గజ గాయకులు, నెల్లూరీయుడు ఎస్పి బాలసుబ్రమణ్యంను నెల్లూరీయులు, రాష్ట్ర ప్రభుత్వం మరిచిపోయినట్లు కనిపిస్తోంది. ఆయన 4వ వర్ధంతి నాడు కొందరు అభ్యుదయవాదులు గుర్తించి సభ నిర్వహించారు. ఆయన మిత్రులు, స్నేహితులు, నగర పెద్దలు, ప్రజలు ఆ మహాగాయకునికి సరైనా గుర్తింపు ఇవ్వలేదనే ఆవేదన ఆయన అభిమానుల్లో కనిపిస్తోంది. సింహపురి ఖ్యాతిని ప్రపంచ నలుమూలల వ్యాప్తి చేశారు. నెల్లూరు యాస, బాస, చలోక్తులతో ఎప్పుడు సింహపురిని గుర్తుచేశారు. ఆయనను ప్రపంచ, దేశం గుర్తించినా సముచితంగా గౌరవించినా నెల్లూరులో ఆయనకు సరైన గుర్తింపు రాలేదు..

ఎస్పి బాలసుబ్రమణ్యం (ఫైల్)

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

శ్రీపతి పండితారాధ్యుల బాల సుబ్రమణ్యం 1946 జూన్ 4న నెల్లూరులోని కోనేటిమ్మపేటలో సాంబమూర్తి, శకుంతలమ్మ దంపతులకు జన్మించారు. ఇక్కడే విద్యాబుద్దులు నేర్చుకున్నారు. గూడూరులోని కాళిదాసు కళానికేతన్‌లో జరిగిన వార్షికోత్సవంలో పాటల పోటీల్లో పాల్గొన్నారు. ఆ సభకు ముఖ్యఅతిథిగా హాజరైనా గాయని జానకీ ఆయనను మద్రాసు రావాలని, సినిమాలో మంచి గర్తింపు వస్తుందని ఆహ్వానించారు. 1966లో సినీనటులు పద్మనాభం నిర్మించిన శ్రీశ్రీశ్రీ మర్యాదరామన్న సినిమాలో పాటతో ఎస్పి బాలసుబ్రమణ్యం పాటల ప్రస్తానం మొదలైంది. గాయకుడిని సినీ జీవితం ప్రారంభించి ప్రఖాత్య గాయకుడిగా ఎదిగారు. తెలుగు, తమిళ, కన్నడ, హిందీల్లో సుమారు 40 వేల పాటలు పాడారు. గాయకుడు, నటుడు, నిర్మాత, సంగీత దర్శకులు, టివి వ్యాఖత, డబ్బింగ్ కళాకారులు, ఇలా సినీమా అన్ని రంగాల్లో ఎదిగారు.దేశం అయనను అనేక సందర్భాల్లో గుర్తించింది. 2001లో పద్మశ్రీ, 2011లో పద్మ భూషన్, మరణాంతరం 2021 పద్మ విభూషణ్ అవార్డులతో గౌరవించింది. రాష్ట్ర ప్రభుత్వం 25 సార్లు సంది అవార్డులు అందించినట్లు రికార్డులు చెబుతున్నాయి. ఎక్కడకెళ్లినా నెల్లూరు యాస, బాసతో ప్రత్యేక చాటుకున్నారు. అనేక సార్లు గూడూరులో జరిగిన కాళిదాసకళానికేత్ వార్షికోత్సవాల్లో పాల్గొన్నారు. నిత్యం నెల్లూరు వస్తూ స్నేహితులు, బంధువులు, మిత్రులతో గడిపేవారు. నెల్లూరు ఖ్యాతిని నలుదిశగా వ్యాప్తి చేశారు. నెల్లూరులో జన్మించిన ప్రముఖుల్లో ఎస్పి బాలసుబ్రమణ్యం ఒకరు. కోవిడ్-19లో 2020 సెప్టెంబర్ 25న చెన్నయ్‌లో కన్నుమూశారు

ఎస్పి బాలును మరిచారా...!

ప్రపంచ వ్యాపితంగా గాయకుడిగా ఎంతో పేరు తెచ్చుకున్న నెల్లూరీయుడు ఎస్పి బాలసుబ్రమణ్యంను నెల్లూరులోని ప్రముఖులు, విద్యావేత్తలు, ప్రజలు మరిచిపోయారు. కనీస గౌరవం గుర్తింపు ఇవ్వలేదు. సెప్టెంబర్ 25న ఆయన నాలుగో వర్ధంతి. ఆయన సన్నిహితులు, మిత్రులు సైతం ఆయను గుర్తించుకోలేదు. నగరంలోని 16వ డివిజన్ ప్రజలు ఒకరు మాత్రమే ఎస్పి బాల సుబ్రమణ్యం గుర్తిం చుకున్నారు. అభ్యుదయ వాదులు, వామపక్షవాదులు అక్కడ నిర్మించిన పార్కుకు పేరు పెట్టుకున్నారు. బుధ వారం ఆయన పేరుపై సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా స్థాయి పాటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. నెల్లూరులో పుట్టి పెరిగి ఖ్యాతిని జాతీయ స్థాయిలో నిలిపిన నెల్లూరు బిడ్డ ఎస్పిబికి సరైన గౌరవం, గుర్తింపు నెల్లూరీయులు ఇవ్వలేదనే లోటు కనిపిస్తోంది....

కాంస్య విగ్రహం ఏర్పాటు చేయాలి..!

నెల్లూరు నగరంలో ఎస్పి బాలసుబ్రమణ్యం కాంస్య విగ్రహం ఏర్పాటు చేయాలనే డిమాండ్ ఉంది. ఇది ఆయనను నెల్లూరీయులు గర్తించి, గౌరవించుకోవడంతో సమానం. నగరంలోని కొందరు వ్యక్తులు ఈ ప్రయత్నం చేసినా నాలుగేళ్లలో కార్యరూపం దాల్చలేదు. కృష్ణపట్నం రోడ్లు, పొదలకూరు రోడ్డు ఎస్పి కార్యాలయం, మాగుంట లేవుట్ తదితర ప్రాంతాల్లో విగ్రహ ఏర్పాటును అనువైనస్థలం ఉంది. నగరంలోని ప్రభుత్వం, ప్రముఖులు, పెద్దలు, సన్నిహితులు ముందుకొస్తే ఎస్పి బాలసుబ్రమణ్యం కాంస్య విగ్రహం కార్యరూపం దాల్చుతుంది. 2025 సెప్టెంబర్ 25 ఐదో వర్ధంతి నాటికైనా నెల్లూరు నగర నడిబోడ్డున ఆయనకు సరైన గుర్తింపు ఇస్తారని ప్రజలు, ఆయన అభిమానులు కోరుతున్నారు.

స్కానింగ్ కేంద్రాలలో తనిఖీ

ప్రజాశక్తి-నెల్లూరు :పిసి అండ్ పిఎన్‌డిటి చట్టం అమలులో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు నగరంలోని పలు స్కానింగ్ కేంద్రాలను గురువారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టరు షేక్ ఖాదర్‌వలి, జిల్లా మాస్ మీడియా అధికారి కె.కనకరత్నం, సిబ్బంది ఈ తనిఖీలల్లో పాల్గొన్నారు. డిస్ట్రిక్ ప్రోగ్రాం కో- ఆర్డినేటర్ (క్షయ) జి . విజయ్ కుమార్ పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు కృషి

ప్రజాశక్తి-నెల్లూరు :ప్రకృతి పరిరక్షణకు కాలుష్యాన్ని నివారించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జిజిహెచ్ అసోసియేటెడ్ ప్రొఫెసర్ డాక్టర్ కొణతం భాస్కర్ అన్నారు. గురువారం, నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్, రూడ్స్ చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో వేదాయపాలెం, చైతన్యపురి కాలనీలోని సుస్మిత నర్సింగ్ కాలేజీ విద్యార్థులతో స్వచ్ఛత హి సేవ 2024 ర్యాలీ నిర్వహించారు. స్వచ్ఛత, ప్రకతి పరిరక్షణపై ప్రచారం చేసి విద్యార్థుల ర్యాలీని ఆయన ప్రారంభించి మాట్లాడారు. పర్యావరణాన్ని పరిరక్షిం చుకోవాలన్నారు. జిల్లా పిహెచ్‌సి గౌరవాధ్యక్షులు అనుముల జయప్రకాష్, రూడ్స్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ షేక్ రసూల్, పి. హెచ్.పి నాయకులు శాఖవరపు వేణుగోపాల్, గోరంట్ల శేషయ్య, దేవరకొండ శ్రీనివాసులు ఉన్నారు.

'స్వర్ణాంధ్ర -2047'పై అవగాహన

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :మండలంలోని సౌత్ ఆములూరు మండల ప్రజా పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం స్వర్ణాంధ్ర-2047 పై అవగాహన కార్యక్రమం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్. అహ్మద్ బాషా మాట్లాడుతూ వికసిత్ భారత్ కార్యక్ర మంలో భాగంగా 2047వ సంవత్సరంలో భారతదేశం 100 సంవత్సరాల స్వాతంత్ర దినోత్సవ వేడుకల నిర్వ హించుకోబోతోందని తెలిపారు. సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ కె. సునీజ స్వర్ణాం ధ్ర 2047 ప్రజల దార్శనిక కరపత్రాలు అందజేశారు. రా ష్ట్ర ప్రభుత్వానికి అందజేయవలసిన సూచనల గురించి క్యూఆర్ కో డ్ స్కాన్ గురించి వివరించారు. ఉపాధ్యాయులు కె.వసంత లక్ష్మి, బి. కష్ణవేణి ఉన్నారు.

భూసేకరణ పనులు వేగవంతం : కలెక్టర్

ప్రజాశక్తి-నెల్లూరు :జిల్లాలో ప్రాజెక్టులు, జాతీయ రహదారులు, రైల్వే లైన్స్, నిర్మాణాల కోసం చేపట్టిన భూసేకరణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఓ.ఆనంద్ అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్ లోని శంకరన్ హల్ లో జిల్లాలో జాతీయ రహదారులు, రైల్వే లైన్ లు, ప్రాజెక్టుల భూసేకరణపై అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. అధికారులనుద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో భూసేకరణ సమస్యలు పరిష్కరించి అభివద్ధి పనులు ముమ్మరంగా చేపట్టాలన్నారు. రైతుల నుండి సేకరించిన భూములకు బిల్లులు చెల్లించాలన్నారు. జాయింట్ కలెక్టర్ కె. కార్తిక్, కందుకూరు సబ్ కలెక్టర్ పూజా, నెల్లూరు రెవెన్యూ డివిజనల్ అధికారి మలోల, కావలి రెవెన్యూ డివిజనల్ అధికారి సీనా నాయక్, భూసేకరణ స్పెషల్ కలెక్టర్ పద్మావతి, జాతీయ రహదారుల ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎం.కె.చౌదరి, జిల్లా గ్రామీణ నీటి సరఫరా శాఖ ఎస్.ఇ డి.వి.రమణ,తెలుగు గంగా ప్రాజెక్ట్ స్పెషల్ డిప్యూటీవ్ కలెక్టర్ విద్యాసాగర్, సోమశీ లప్రాజెక్ట్ ఎస్.ఇ రంగ బాబు ఉన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ ఓ ఆనంద్

అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు న్యాయం చేయాలి

ఎపి జెఎసి అమరావతి రాష్ట్ర చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి-నెల్లూరు

గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రాష్ట్ర ప్రభుత్వ శాఖలలో పని చేసే లక్షలాది మంది అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు తీవ్ర అన్యాయం జరిగిందని, 11వ పిఆర్‌సి ప్రకటించిన సమయంలో సైతం వీరికి అన్యాయం జరిగిందని ఎపి జెఎసి అమరావతి రాష్ట్ర చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అల్లం సురేష్ బాబు పేర్కొన్నారు. గురువారం నగరంలోని రైల్వే ఫీడర్స్ రోడ్డు నందుగల వెటర్నరీ పాలి క్లినిక్ ఆవరణంలోని సమావేశ మందిరంలో ఎపి జేఏసీ అమరావతి అనుబంధంగా ఉన్న కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లాస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం అసోసియేషన్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఏ మహిధర్ బాబు, ఎస్ విజయ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించగా ఏపీ జెఎసి అమరావతి రాష్ట్ర చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు అతిథిగా హాజరై మాట్లాడారు. అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల జీతభత్యాలు పెంపుదల, జీతల్లో వ్యత్యాసాలు, ప్రభుత్వ పథకాలు నిలిపివేత, కనీస వైద్య సదుపాయాలు లేకపోవడం లాంటి అనేక అంశాలు గత ప్రభుత్వ హయంలో అనేక సందర్భాల్లో ఏపీ జేఏసీ అమరావతి పక్షాన తీసుకువెళ్ళినా పట్టించుకోకుండా, పూర్తిగా నిర్లక్ష్యం వహించారన్నారు. రాష్ట్రంలోని లక్షలాది మంది అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు తీవ్రంగా నష్టపోయారని, నూతన ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వంపై వారంతా ఆశలు పెట్టుకుని ఉన్నారని,వారికి న్యాయం చేయాలని కోరారు. పలువురు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బొప్పరాజు వెంకటేశ్వర్లు

ఎంఎల్‌ఎసి 'పర్వతరెడ్డి'తో కార్పొరేటర్లు భేటి

ప్రజాశక్తి -నెల్లూరు : నెల్లూరు రాంజీ నగర్ లోని ఎంఎల్‌సి పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి కార్యాలయంలో పలువురు కార్పొరేటర్లు ఆయనతో భేటి అయ్యారు. వారంతా స్థానిక సమస్యల గురించి చర్చించారు. ఈ సమావేశానికి 46 వ డివిజన్ కార్పొరేటర్ వేలూరు మహేష్,13 వ డివిజన్ కార్పొరేటర్ ఊటుకూరు నాగార్జున,42 వ డివిజన్ కార్పొరేటర్ కరిముల్లా,45 వ డివిజన్ ఇంచార్జ్ ముదిరెడ్డి సుబ్బారెడ్డి 8 వ డివిజన్ కార్పొరేటర్ కామాక్షి దేవి,50 వ డివిజన్ కార్పొరేటర్ గుంజి జయలక్ష్మి హాజరయ్యారు. నెల్లూరు నగర నియోజకవర్గానికి సంబంధించి పార్టీ బలోపేతంపై పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తో కలిసి వారు చర్చించారు

కార్పొరేటర్లతో చర్చిస్తున్న ఎంఎల్‌సి

'నూకసాని'కి శుభాకాంక్షలు

ప్రజాశక్తి - లింగసముద్రం :ఎపి టూరిజం డెవలెప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన ప్రకాశం జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీ జెడ్‌పి చైర్మన్ నూకసాని బాలాజీకి లింగసముద్రం మండల పరిషత్ మాజీ అధ్యక్షురాలు గూడూరి కల్పనా రంగనాథ్ గురువారం ఒంగోలులో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేశారు.మేదరమెట్ల పాలెం గ్రామ టిడిపి అధ్యక్షులు కూర పాటి విజయభాస్కర్, పెద్దపవని టిడిపి నాయకులు మధు, నారిశెట్టి వెంకటేశ్వర్లు తదితరులు బాలాజీని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మండల తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బోడి సురేష్ యాదవ్ నూకసాని బాలాజీని ఆయన నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

డాక్టర్ బాలాజీని సత్కరిస్తున్న మాజీ ఎంపిపి కల్పన

విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు తిక్కవరపు రామిరెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కెరీర్ గైడెన్స్‌పై విద్యార్థులకు గురువారం ప్రత్యేక అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అతిథిగా వచ్చిన వల్లూరి వెంకటేశ్వరరావును కళాశాల ప్రిన్సిపల్ ఓరుగంటి వెంకటేశ్వరరావు ఆహ్వానించారు. సామాన్యమైన రైతు బిడ్డ నుండి అసాధారణమైన స్థాయికి చేరుకున్న మన ముఖ్య అతిథి వక్త వల్లూరి వెంకటేశ్వరరావు అని తెలిపారు.వక్త వల్లూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తాను హైదరాబాదులోని సినీ ప్రముఖులైనటువంటి చిరంజీవి ,అల్లు అర్జున్ ,రామ్ చరణ్, తేజ వంటి వ్యక్తులకు సలహాదారుడిగానూ, అభ్యసన అనుభవాలు నేర్పినటువంటి వ్యక్తిగాను అన్నిచోట్ల సుపరిచితున్ని అని తెలిపారు.కాకు నేటివ్ స్కిల్స్.సెల్ఫోన్ ఫోర్ మెంట్స్, లెర్నింగ్ క్రియేటివ్, నాలెడ్జి, వంటి విషయాలు తెలిపారు. ప్రిన్సిపల్ ఓరుగంటి వెంకటేశ్వరరావు, తొట్టెంపూడి సుబ్బారావు, మస్తాన్వలి ,పరుచూరి ఉష, సీతారామమ్మ,చుండూరి బాబురావు, భాస్కరరావు, నరసింహారావు, హజరత్తయ్య, కట్ట సుబ్బారావు, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

సిబిఐతో విచారణ జరిపించాలి : బుర్రా

ప్రజాశక్తి-కందుకూరు : తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డు ప్రసాదం విషయంలో కల్తీ జరిగిందని ముఖ్యమంత్రిచంద్రబాబు నాయుడు చేస్తున్న ప్రచారంపై సిబిఐ విచారణ జరిపి వాస్తవాలు వెలుగులోకి తేవాలని కందుకూరు యోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ డిమాండ్ చేశారు. గురువారం కందుకూరు వైసిపి కార్యాలయంలో బుర్రా మధుసూదన్ యాదవ్ విలేకరుల సమావేశంలో మాట్లా డారు. ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి భక్తుల మనోభావాలతో చెలగాటమాడే విధంగా మాట్లాడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. . ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేయడం ముఖ్యమంత్రికి సాధ్యం కాకనే ఇలాంటి తప్పుడు ప్రచారాలకు పూనుకుంటున్నారని విమర్శించారు. వైసిపి నాయకులు గణేశం గంగిరెడ్డి ,షేక్ రఫీ ,ముప్పవరపు కిషోర్ ,జాజుల కోటేశ్వరరావు,రావులకొలు బ్రహ్మనదం తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బుర్రా మధుసూదన్ యాదవ్

మాగుంట పార్వతమ్మ అంత్యక్రియలు

ప్రభుత్వ లాంఛనాలతో ముగింపు - భారీగా హాజరైన ప్రముఖులు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

మాజీ ఒంగోలు ఎంపి మాగుంట పార్వతమ్మ అంత్యక్రియలు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ లాంఛనాలతో నెల్లూరులోని బోడిగాడి తోటలోని శ్మశానవాటిలో నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ హాజరయ్యారు. ఆమె పార్థివదేహాన్ని చూసేందుకు ప్రకాశం, నెల్లూరు జిల్లాల నుంచి భారీగా టిడిపి, వైసిపి, కాంగ్రెస్ నాయకులతోపాటు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. గురువారం మధ్యాహ్నం 4 గంటలకు సరస్వతి నగర్‌లోని ఆమె నివాసం నుంచి పోలీసుల గౌరవ వందనం, బ్యాండ్‌తో అంత్యక్రియలు ప్రారంభమయ్యాయి. నెల్లూరు ట్రంకురోడ్డు, ఎస్-2, విజయమహల్ గేట్, గాంధీబొమ్మ, సుందరయ్య బొమ్మ, ఆత్మకూరు బస్టాండ్ మీదుగా శ్మశానవాటిక వరకు అంతిమయాత్ర సాగింది. పోలీసులు గౌరవ సూచికంగా గాల్లో మూడు రౌండ్లు కాల్పులు జరిపి నివాళి అర్పించారు. అక్కడ ఆమె చితికి మనుమడు మాగుంట సుబ్బిరామిరెడ్డి అంత్యక్రియలు నిర్వహించారు. అంతకు ముందు పలువురు ప్రజా ప్రతినిధులు, వివిధ రాజకీయపార్టీల నాయకులు, ప్రముఖులు ఆమె పార్థివదేహానికి నివాళులర్పించారు. పార్వతమ్మ మరిది, ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డిని, మాగుంట కుటుంబసభ్యులను పరామర్శించారు. మాగుంట పార్వతమ్మ సేవలను గుర్తుచేసుకున్నారు.సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్, మాజీ ఎంపి పనబాకలక్ష్మి, మాజీ ఎమ్మెల్యేలు కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి, కరణం బలరాం, కంభంపాటి విజయరామిరెడ్డి, నన్నపనేని రాజకుమారి, మాజీ ఎమ్మెల్సీ వాకాటి నారాయణరెడ్డి, మాజీ జెడ్‌పి చైర్మన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి, సూళ్లూరుపేట చెంగాళమ్మ ఆలయ మాజీ చైర్మన్ వేనాటి రామచంద్రారెడ్డి, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, ఎంఎల్‌సి పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి పలువురు ప్రముఖులు ఉన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం తరుపున మంత్రి గొట్టిపాటి రవికుమార్ నివాళి అర్పిస్తున్న దృశ్యం

అంతిమయాత్ర దృశ్యం

వరద బాధితులకు విరాళాలు

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన ప్రిన్సిపాల్, సిబ్బంది విజయవాడ, గుంటూరు, ఉత్తరాంధ్ర వరద బాధితుల సహాయార్థం విరాళాలు సేకరించి ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావుని కలిసి గురువారం ఆ విరాళాన్ని ముఖ్యమంత్రి సహాయ నిధికి అందజేశారు. కళాశాలలో సేవలందిస్తున్న బోధన , బోధనేతర సిబ్బంది ఒకరోజు వేతనమైన రూ. 1,10,987, కళాశాలలోని ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో వాలంటీర్లు కళాశాల విద్యార్థుల నుంచి, కందుకూరు పుర ప్రజల నుంచి రూ. 12,073 సేకరించారు. కళాశాల సిబ్బంది, ఎన్ఎస్ఎస్ తరపున కళాశాల 1,23,060 రూపాయలను సీఎం సహాయనిధి కోసం ఎంఎల్ఎ నాగేశ్వరరావుకి అందించారు. సేవా కార్యక్రమాలు టి.ఆర్.ఆర్ ప్రభుత్వ కళాశాల ఎప్పుడూ ముందు ఉందని, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రవికుమార్ ఈ సందర్భంగా చెప్పారు. ఐక్యూఏసీ కో-ఆర్డినేటర్ డాక్టర్ పి.రాజ గోపాల్ బాబు, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్లు కోటపాటి నరేష్ రాజా, షేక్ షానాజ్ బేగం, లైబ్రేరియన్ గడ్డం బ్రహ్మయ్య పాల్గొన్నారు.

ప్రజాశక్తి - లింగసముద్రం :ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు పిలుపుతో విజయవాడ వరద బాధితులకు తమవంతుగా పలువురు సాయంచేస్తూ దాతత్వం చాటుకుంటున్నారు. లింగసముద్రంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వర రావుకు పలువురు టిడిపి నాయకులు విరాళాలు అందజేశారు. లింగ సముద్రం మండలంలోని యర్రారెడ్డిపాలెం గ్రామ టిడిపి నాయకుడు రాజారపు మాలకొండయ్య రూ. 25,116, చెకును ఎంఎల్ఎకు స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో అంద జేశారు. లింగసముద్రం గ్రామానికి చెందిన టిడిపి నేత అర్థాకుల వెంకటేశ్వర్లు (బాబు) రూ. 20 వేలు, దేవకి సుబ్ర హ్మణ్యం రూ. 10 వేలు, పెద్దపవనికి చెందిన టిడిపి నాయకులు షేక్ రఫీ రూ. 10 వేలు, షేక్ కరీముల్లా రూ.10 వేలు, సయ్యద్ మాబు రూ. 10 వేలు, షేక్ హమద్ రూ. 10 వేలు, సయ్యద్ నాయబ్ రూ. 10వేలు విరాళం గా అందజేశారు. వారిని ఎంఎల్ఎ అభి నందించారు. ఎంపిడిఒ కట్టా శ్రీనివాసులు,మాజీ ఎంపిపి గూడూరి కల్పనా రంగనాథ్ ఉన్నారు.

కందుకూరులో..

ఎంఎల్ఎకు చెక్కను అందజేస్తున్న మాలకొండయ్య

ఘనంగా ఎంఎల్ఎ శ్రీధర్‌రెడ్డి జన్మదిన వేడుకలు

పలుచోట్ల సేవా కార్యక్రమాలు

ప్రజాశక్తి-నెల్లూరు : రూరల్ నియోజకవర్గం పరిధిలోని20వ డివిజన్ ప్రాంతంలోని జనహిత వాత్సల్య అనాథాశరణాల యంలో, 2వ డివిజన్ గుడిపల్లిపాడులో, ఏసి నగర్‌లోని గీతామయి బాలభవన్‌లో, ఆటోనగర్ ప్రాంతంలో రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక 20వ డివిజన్ కార్పొరేటర్ చేజర్ల మహేష్‌బాబు ఆధ్వర్యంలో జనహిత వాత్సల్య అనాథ శరణాలయంలో కేక్ కట్ చేసి పిల్లలకు అల్పాహారం అందజేశారు. డివిజన్ నాయకులు దారా మల్లికార్జున్, పెనబాక దిలీప్ రెడ్డి, పోతురాజు రవి, ఆనంగి రమణయ్య, మనుబోలు రవీందర్ రెడ్డి, నాటకరాని నవీన్‌ఉన్నారు. 2వ డివిజన్ కార్పొరేటర్ పడిగినేటి రామ్మోహన్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేక్ కట్టింగ్, చీరల పంపిణీ, అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. టిడిపి నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి, పొలూరు సుబ్బన్న, మనుబోలు రామ్మోహన్ రెడ్డి, మనుబోలు శ్రీధర్ రెడ్డి, పడిగినేటి సేతురామ్, రాచూరు రమేష్, కొమరిక నాగరాజు, వేడిచర్ల నారాయణ, తాత సుబ్బారావు, తాళ్ల సురేంద్ర, పులి వెంకటేష్, పడిగినేటి మహేష్, పిగిలం మల్లికార్జున, ఎర్రగల హనుమ, పిగిలం సుబ్బయ్య పాల్గొన్నారు.గీతామయి బాలభవన్‌లో: అల్లిపురం మాజీ ఉపసర్పంచ్ పోలూరు సుబ్బయ్య ఆధ్వర్యంలో రూరల్ ఎంఎల్ఎ కోటరెడ్డి శ్రీధర్‌రెడ్డి పుట్టిన రోజును పురస్కరించుకోని ఏసీ నగర్ బాబు గిరిజన కాలనీలో ఉన్నటువంటి గీతామాయి బాలభవన్ నందు పిల్లలకు పెద్దలకు కేకులు స్వీట్స్ పండ్లు మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.పోలూరు సురేంద్ర, ఆశ్రమ నిర్వాహకులు తమ్మినేని పాండు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.స్థానిక ఆటోనగర్లో తెలుగుదేశం పార్టీ నేత జహీర్ ఆధ్వర్యంలో రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకోని భారీ స్థాయిలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మైనార్టీ నేతలు సయ్యద్ సమీ, శంషుద్దీన్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.



వ్యవసాయ రంగానికి ప్రాధాన్యత

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :వ్యవసాయ రంగానికి, అన్నదాతల అభ్యున్నతికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) ప్రాధాన్యతనిస్తుందని నెల్లూరు ఆర్.బి.ఒ క్రెడిట్ సిఎం బి. శాంతి రాజు పే ర్కొన్నారు. రైతు దినోత్సవాన్ని పురస్కరించుకొని తోట పల్లి గూడూరు ఎస్.బి.ఐలో గురువారం రైతులకు సన్మా నకార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి క్రెడిట్ సిఎం శాంతి రాజు, సిపిఎల్ చీఫ్ మేనేజర్ (తిరుపతి), ఎఫ్. ఎస్. టీ.డి పి. రాజరాజేశ్వరి (తిరుపతి), ఎస్బిఐ మేనే జర్ (టిపి గూడూరు) తదితరులు పాల్గొన్నారు. శాంతి రాజు మాట్లా డుతూ వ్యవసాయ రంగా నికి, రైతులకు, స్టేట్ బ్యాంకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చి ప్రోత్సహిస్తుం దన్నారు టిడిపి తిరుపతి పా ర్లమెంటు నియోకవర్గం ప్రధాన కార్యదర్శి మన్నెం జితేం ద్ర గౌడ్ మాట్లాడుతూ కౌలు రైతుల అభున్నతిపై ప్రత్యేక దష్టి సారించాలని బ్యాంక్ అధికారులను కోరారు. టిపిగూడూరు ఎస్‌బిఐ బ్రాంచి నుంచి ప్రతి ఏటా పంట రుణాలు తీసుకొని సకాలంలో చెల్లిస్తున్న రైతులు జితేంద్ర గౌడ్, ఇస్కపాలెం గ్రామ పంచాయితీ సర్పంచ్, టిడిపి నాయకులు ఇంగిలేల వెంకట చైతన్య కుమార్‌ను, పది మంది రైతులను బ్యాంకు అధికారులు సన్మానించారు.

జితేంద్ర గౌ డ్ ను సన్మానిస్తున్న బ్యాంకు అధికారులు

'ఇది మంచి ప్రభుత్వం'

ప్రజాశక్తి-కందుకూరు : తిరుమల ఆలయ పవిత్రతను మాజీ సిఎం జగన్మోహన్‌రెడ్డి మంటగలిపారని శ్రీవారి లడ్డు ప్రసాదంలో కల్తీ నెయ్యి ఉపయోగించి భక్తుల మనోభావాలు దెబ్బతీశారని ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. .కందుకూరు మున్సిపాలిటీ 7వ వార్డు, విక్కిరాలపేట రోడ్డులో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఎంయల్ఎ నాగేశ్వరరావు పాల్గొన్నారు. తిరుమల కొండపై కల్తీనెయ్యి వ్యవహారంలో స్థానిక వైసిపి ఇన్‌ఛార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. టిడిపి ఆచారాలు, భక్తుల నమ్మకాలతో ఆటలా డొద్దని హెచ్చరించారు. టిడిపి పట్టణ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, మాజీ అధ్యక్షుడు పిడికిటి వెంకటేశ్వర్లు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఉప్పుటూరి శ్రీనివాసరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను, ఉపాధ్యక్షుడు వడ్డెళ్ళ రవిచంద్ర, 7వ వార్డు టిడిపి అధ్యక్షుడు గౌస్ బాషా, పార్టీ రాష్ట్ర కమిటీ నాయకులు చిలకపాటి మధు, షేక్ రఫీ, బెజవాడ ప్రసాద్, చదలవాడ కొండయ్య, బిజెపి నియోజకవర్గ ఇంచార్జ్ ఘట్టమనేని హరిబాబు, ఉన్నం భాస్కర్ ఉన్నారు.

మాట్లాడుతున్న ఇంటూరి

పార్వతమ్మకు 'ఇంటూరి' నివాళి

ప్రజాశక్తి-కందుకూరు : నెల్లూరులో ఒంగోలు మాజీ ఎంపీ మాగుంట పార్వతమ్మ భౌతికకాయానికి ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు గురువారం పూల మాలవేసి నివాళులర్పించారు. పార్వతమ్మ కుటుంబసభ్యులు, ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డిని కలిసి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

పార్వతమ్మ భౌతికకాయానికి నివాళి అర్పిస్తున్న 'ఇంటూరి'

కొండారెడ్డికి నివాళి

ప్రజాశక్తి -వలేటివారిపాలెం :వలేటివారిపాలెం మండలంలోని అమ్మపాలెంలో వైసిపి సీనియర్ నాయకులు, మాజీ ఎంపిటిసి వరికూటి కొండారెడ్డి దశదినకర్మకు గురువారం మాజీ మంత్రి మానుగుంట మహీధర్ రెడ్డి, ఎంఎల్‌సి తూమాటి మాధవరావ, కందుకూరు వైసిపి సమన్వయకర్త బుర్రా మధుసూదన్ యాదవ్ తదితరులు హాజరయ్యారు. వారంతా కొండారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. నివాళి అర్పించిన వారిలో వైసిపి నాయకులు పరిటాల వీరాస్వామి కూచిపూడి విజయ్ కుమార్ కాకు వెంకటస్వామి కట్టా హనుమంతురావు చిన్ని బోయిన ఓబుల్ కొండయ్య ఇంటూరి హరిబాబు పరిటాల సంగయ్య కొత్త గోపి ఉన్నారు.

పలుచోట్ల దశదిన ఖర్మలకు 'ఇంటూరి' హాజరు

ప్రజాశక్తి-కందుకూరు :కందుకూరు మున్సిపాలిటీ పరిధిలోని చుట్టుగుంటలో పట్టణ టిడిపి మాజీ అధ్యక్షుడు, పార్టీ సీనియర్ నాయకుడు కంద్రా మాల్యాద్రి తండ్రి సోమయ్య దశదినకర్మకు ఎంఎల్ఎ శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు హాజరైఔ నివాళుల్పించారు. అనంతరం కందుకూరు మండలం ఓగూరు గ్రామంలో ఒంగోలు డైరీ మాజీ చైర్మన్, పార్టీ సీనియర్ నాయకుడు చల్లా శ్రీనివాసరావు తల్లి లక్ష్మమ్మ దశదినకర్మకు హాజరై నివాళులర్పించారు. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య , ఒంగోలు పార్లమెంటు టిడిపి అధ్యక్షులు, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన డాక్టర్ నూకసాని బాలాజీ ,మాజీ ఎంయల్ఎ కరణం బలరాం, ఇతర ప్రముఖులు హాజరయ్యారు. కందుకూరు పట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల టిడిపి అధ్యక్షులు నార్నే రోశయ్య, వలేటివారిపాలెం మండల టిడిపి అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, పలువురు టిడిపి నాయకులు హాజరై చల్లా శ్రీనివాసరావు కుటుంబ సభ్యులను పరామర్శించారు.

ప్రజాశక్తి - లింగసముద్రం :మండలంలోని పెంట్రాల పంచాయతీ పరిధిలోని చాగంవారిపాలెంలో టిడిపి నాయకుడు చిరుమామిళ్ల మాల్యాద్రి తల్లి లక్ష్మమ్మ దశదినకర్మకు గురువారం సాయంత్రం శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు హాజరై నివాళులర్పించారు ఆయన వెంట వలేటివారిపాలెం మండల టిడిపి అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, లింగసముద్రం మండల తెలుగురైతు అధ్యక్షులు మద్దెల రామారావు,టిడిపి నాయకులు గొల్లపల్లి వెంకటేశ్వర్లు,కిలారి కొండయ్య,చాగం హాజరత్తయ్య,బాసం మాలకొండయ్య,మద్దెల కోటేశ్వరరావు ఉన్నారు.

శాంతినగర్లో భారీ దొంగతనం

ప్రజాశక్తి-కొవ్వూరు+ ఇంటికి తాళం వేసి వెళ్లే చాలు చోరీ చేసేందుకు గుర్తు తెలియని దొంగలు సిద్ధంగా ఉన్నారు. వారి కంటికి తాళం వేసిన ఇల్లు కనిపిస్తే ఇక అంతే. కోవూరు తాలూకా ఆఫీస్ సమీపంలోని శాంతినగర్ 2వ వీధిలో నివాసం ఉంటున్న ఉప్పలపాటి నాగిరెడ్డి ఇంట్లో బుధవారం రాత్రి గుర్తు తెలియని దొంగలు బీరువాలు పగలగొట్టి బెడ్‌రూంలోని అల్మారాలో 25 సవర్ల బంగారు నగలు, 2 కేజీల వెండిని అపహరించుకుపోయారు. నాగిరెడ్డి దంపతులు 25వ తేదీ ఉదయం ఇంటికి తాళం వేసి రేబాలలో ఉన్న తమ కుమార్తె ఇంటికి వెళ్లారు. ఈ నేపథ్యంలో బుధవారం రాత్రి గుర్తు తెలియని దొంగలు తలుపు తాళాలు పగలగొట్టి భారీ చోరీకి పాల్పడ్డారు. సమాచారం తెలుసుకున్న బాధితులు ఇంటిని పరిశీలించి వెంటనే పోలీసుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు గురువారం ఉదయం సంఘటనా స్థలాన్ని రూరల్ డీఎస్పీ జి. శ్రీనివాసరావు, క్లూస్ టీమ్ తో కలిసి నిశిత పరిశీలన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన బాధిత కుటుంబ సభ్యులతో దొంగతనం సంబంధించి వివరాలు మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల్లూరు రూరు డివిజన్ పరిధిలోని ఏ ప్రాంతంలోని వారైనా ఊరికి వెళ్లేప్పుడు ఆటువంటి వారు ఎల్‌హెచ్‌ఎమ్‌ఎస్ యాప్ లో నమోదు చేసుకుంటే ఆ ఇంటి పై పోలీసు నిఘా ప్రత్యేకంగా ఉంటుందన్నారు. అదేవిధంగా గ్రామంలో ఉన్న గ్రామ పెద్దలు వారి నివాస ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా దృష్టి సారిస్తే సాధ్యమైనంత వరకు ఇటువంటి దొంగతనాలను పూర్తిగా అరికట్టవచ్చన్నారు. ముఖ్యంగా ఇంట్లో విలువైన ఆభరణాలు పెట్టకుండా బ్యాంక్ లాకర్ సదుపాయ ఉపయోగించుకుంటే ఇటువంటి సంఘటనలు జరిగే పరిస్థితి రాదన్నారు. సుదూర ప్రాంతాలకు గానీ వివాహాలకు గానీ వెళ్లేవారు తప్పనిసరిగా సమీపంలో ఉన్న పోలీసు స్టేషన్లకు లిఖితపూర్వకంగా సమాచారం ఇవ్వాలన్నారు.కార్యక్రమంలో కోవూరు ఎస్‌ఐ రంగనాథ్ గౌడ్, సిబ్బంది ఉన్నారు.

చోరీ జరిగిన ప్రదేశాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

క్రీడలలో సత్తా చాటిన విద్యార్థులు

ప్రజాశక్తి-ఇందుకూరుపేట:మండలంలోని నరసాపురం ఎంపిడియోర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు కోవూరు నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన బుచ్చిలోని డిఎల్ ఎన్ ఆర్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కోవూరునియోజక స్థాయి క్రీడల్లో నరసాపురం విద్యార్థులు సత్తా చాటారు.స్కూల్ గేమ్స్ క్రీడాపోటీలలో అండర్-14 విభాగంలో ఖోఖో, కబడ్డీలో మొదటి స్థానంలో సాధించగా స్పోర్ట్స్ లో 100 మీటర్స్ లో మొదట స్థానం, 200 మీటర్స్ లో మొదటి స్థానం,400 మీటర్స్ లో మొదటి స్థానం ,600 మీటర్స్ మొదటి స్థానం, లాంగ్ జంప్ లో మొదటిస్థానం సాధించారు. అండర్17 ఇయర్స్ అమ్మాయిల విభాగంలో ఖో-ఖో, కబడ్డీ లో మొదటి స్థానం 100 మీటర్స్ లో మొదటి స్థానం, 200 మీటర్స్ లో మొదటి స్థానం,400 మీటర్స్ లో మొదటి స్థానం,800 మీటర్స్ లో మొదటి స్థానం సాధించారు. లాంగ్ జంప్ లో మొదటి స్థానం, ట్రిపుల్ జంప్ లో మొదటి స్థానం, హై జంప్ లో మొదటి స్థానం సాధించి క్రీడల్లో పాల్గొన్న అన్నింటిలో విజేతగా నిలిచి కోవూరు నియోజకవర్గంలో స్పోర్ట్స్ అండ్ గేమ్స్ లో నరసాపురం పాఠశాల విద్యార్థులు క్లీన్ స్వీప్ చేశారు. అనంతరం నరసాపురం పాఠశాలలోని విద్యార్థులకు అభినందన సభ జరిగింది. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.నాగేశ్వరరావు, వ్యాయామ ఉపాధ్యాయులు ముజీర్,ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థి దశ కీలకం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్:విద్యార్థి దశ చాలా కీలకమైనదని సద్వినియోగం చేసుకుంటే ఉన్నత శిఖరాలు అందుకోవచ్చని ఉర్దూ డిఐ షేక్ ఖాజా మొహిద్దీన్ తెలిపారు.గురువారం ఆత్మకూరు మండలంలోని అశ్వినీపురంలోని ఉర్దూ ప్రాథమిక పాఠశాలను జిల్లా ఉర్దూ పాఠశాలల ఉప తనిఖీ అధికారి షేక్ ఖాజా మొహిద్దీన్ ఇన్‌స్పెక్షన్ నిర్వహించారు.ఈ సందర్భంగా తనిఖీ అధికారి పాఠశాల ప్రార్థన సమయానికి హాజరై విద్యార్థులకు తగిన సూచనలు సలహాలిచ్చారు. విద్యార్థి జీవితంలో సమయం చాలా విలువైనదని దానిని ఎవరైతే సక్రమంగా వినియోగించుకుంటారో వారు ఉన్నత స్థాయికి ఎదుగుతారని తెలిపారు., విద్యార్థి దశ నుంచి దీన్ని అందరూ అలవరచు కోవాలని తెలిపారు. విద్యా వ్యవస్థలో ప్రస్తుతం జరుగుతున్న మార్పులను గమనిస్తూ ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు అప్డేట్ గా ఉండి విద్యార్థులకు నాణ్యమైన విద్య ను అందించాలన్నారు. చదువులో వెనుక బడిన విద్యార్థులకు ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు.పాఠశాలలో విద్యార్థుల సామర్థ్యాలను, విద్యార్థుల వర్క్ బుక్స్, సిలబస్, పాఠశాల రికార్డులు, ఉపాధ్యాయుల టీచింగ్ డైరీలు, లెసన్ ప్లాన్స్ ను పరిశీలించారు. ఆయన వెంట ప్రధానోపాధ్యాయులు ఖాదర్ బాషా, ఉపాధ్యాయులు అబ్దుల్ హఫీజులున్నారు.

అగ్నిప్రమాద బాధితులకు చేయూత

ప్రజాశక్తి-జలదంకి: మండలంలోని జమ్మలపాలెం గ్రామంలోని కొత్త హరిజనవాడలో నివాసం ఉంటున్న మైనపాటి వినోద్‌కుమార్ ఇల్లు అగ్నిప్రమాదం కారణంగా కాలిపోయింది.సర్వం కోల్పోయిన కుటుంబానికి మండల రెడ్ క్రాస్ శాఖ అండగా నిలిచింది. షార్ట్ సర్క్యూట్ వల్ల అకస్మాత్తుగా మంటలు చెలరేగడంతో ఇంటిలోని వస్తువులు పూర్తిగా కాలిపోయాయి. ఈ కుటుంబానికి రెడ్ క్రాస్ తక్షణ సహాయ సామాగ్రిని అందజేశారు. వంటపాత్రలు, టార్పాలిన్ పట్టా, దుప్పట్లు తదితర గృహోపకరణాలను ఈ సహాయ సామాగ్రిలో ఉన్నాయి. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ చైర్మన్ వడ్డే శ్రీనాథ్ రెడ్డి మాట్లాడుతూ, ప్రకృతి వైపరీత్యాలు, ఇతర విపత్తుల బాధిత ప్రజలకు అండగా నిలవడం రెడ్ క్రాస్ ప్రధాన లక్ష్యమని తెలిపారు. కార్యక్రమంలో కావలి రెడ్ క్రాస్ చైర్మన్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలకమండలి సభ్యులు దాకార్పు రవి ప్రకాష్, జిల్లా రెడ్ క్రాస్ పాలకమండలి సభ్యులు కలికి శ్రీహరి రెడ్డి పాల్గొన్నారు.

పాఠశాలలలో ఆకస్మిక తనిఖీలు

ప్రజాశక్తి-ఉదయగిరి:మండల పరిధిలోని కృష్ణంరాజు పల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మెయిన్ జిల్లా ఉన్నత పాఠశాలలను ఆర్జేడీయు మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలను మండల విద్యాధికారి షేక్ మస్తాన్‌వలి గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంఇఒ కృష్ణంరాజు మెయిన్ పాఠశాల లో తెలుగు విషయాలను విద్యార్థులచే పదాలు చదివించారు, డిక్టేషన్, పద్య భాగంలో విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలిస్తూ విద్యార్థుల సామర్థ్యాల వారి తరగతి స్థాయి కంటే తక్కువగా ఉన్నవని సరళ పదాలు, ఒత్తు పదాలు, పద్యాలను ధారాళంగా చదువుట విద్యార్థుల సామర్థ్యాలను మెరుగుపడే విధంగా బోధన చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు.జిల్లా ఉన్నత పాఠశాల కృష్ణంపల్లిలో సామాజిక శాస్త్ర విషయంలో విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి విద్యార్థుల సామర్థ్యాలు బాగున్నవని, పాఠశాల మౌలిక వసతులు పూర్తిగా పనులను పరిశీలిస్తూ ఆర్ ప్లాంట్ త్వరితగతిన రిపేర్ చేయించి విద్యార్థులకు అందుబాటులో తేవాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు.కార్యక్రమంలో ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

తనిఖీలు నిర్వహిస్తున్న ఎంఇఒ మస్తాన్‌వలి

ఈల్యాండ్‌ను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయండి

ప్రజాశక్తి-విడవలూరు :మండల పరిధిలోని ఊటుకూరు పల్లిపాలెంలోని సముద్ర తీర ఈ ల్యాండ్ ను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్ కు తమ కార్యాలయంలో విడివిడిగా కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అభివృద్ధి ప్రణాళికలను ఆమె వినతి పత్రం అందజేశారు. అందుకు ఆయన సానుకూలంగా స్పందించి పరిశీలిస్తామని తెలిపారు. త్వరలో ఊటుకూరు పల్లిపాలెం ఈ ల్యాండ్ ను పర్యాటక కేంద్రంగా చూస్తామని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.

చిన్నారి చికిత్స కోసం ఆర్థికసాయం

ప్రజాశక్తి-మర్రిపాడు: మర్రిపాడు గ్రామానికి చెందిన పఠాన్ మస్తాన్, బేగం దంపతుల కుమార్తె హబీబా ఏడాది నుంచి కేన్సర్‌తో బాధపడుతూ ఉంది.నిరుపేద కుటుంబం కావడంతో మెరుగైన వైద్యం కోసం రూ.10లక్షలు ఖర్చవుతుందని డాక్టర్లు చెప్పారు. ఆర్థిక స్తోమతలేక చిన్నారి మంచానికే పరిమితమైంది.విషయాన్ని తెలుసుకున్న మండల జేసిబి యజమానుల అసోసియేషన్ తరపున రూ.11వేలను చిన్నారి తండ్రికి అందజేశారు. కుటుంబ సభ్యులు వారికి కృతజ్ఞతలు తెలిపారు. వైద్య ఖర్చుల కోసం సహాయం చేసే దాతలు కోసం చిన్నారి తల్లిదండ్రులు ఎదురు చూస్తున్నారు.

పారిశుధ్య కార్మికుల సంక్షేమానికి కృషి

ప్రజాశక్తి-కోవూరు

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే పారిశుధ్య కార్మికుల సేవలు అమూల్యమైనవని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. పారిశుధ్య కారికుల ఆరోగ్య పరిరక్షణకు కోవూరు గ్రామంలో నిర్వహించిన మెడికల్ క్యాంప్‌లో ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. కరోనా విపత్తు సమయంలో సాధారణ ప్రజలు బయట తిరగడానికి భయపడే పరిస్థితులలో ప్రాణాలు ఫణంగా పెట్టి శానిటేషన్ పనులు చేసిన పారిశుధ్య కార్మికులు సేవలు అభినందనీయమన్నారు. నిత్యం అపరిశుభ్ర వాతావరణంలో పని చేసే పారిశుధ్య కార్మికులు బ్యాక్టీరియా, వైరస్‌ల కారణంగా వ్యాధుల బారిన పడుతుంటారని విధి నిర్వహణ సమయంలో మాస్కులు గ్లౌజులు లాంటివి వాడుతూ ఆరోగ్యప రమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.దుర్వాసన భరిస్తూ మనం వీధుల్లో పడేసే చెత్తా చెదారమంతా ఎత్తి ఊరికి దూరంగా పారేసే పారిశుధ్య కార్మికులకు వైద్య అవసరాల కోసం కలెక్టర్‌తో మాట్లాడి ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డులు మంజూరు చేసేలా కృషి చేస్తానన్నారు. . ప్రభుత్వ పరంగా పారిశుధ్య కార్మికులకు అందాల్సిన సౌకర్యాల విషయంలో ప్రత్యేక చొరవ తీసుకొని శానిటేషన్ వర్కర్స్ సంక్షేమానికి కృషి చేస్తానన్నారు. పారిశుధ్య కార్మికులు, వారి కుటుంబ సభ్యుల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రతి మూడు నెలలకు ఒక సరైన మెడికల్ క్యాంప్ నిర్వహించాలని అధికారులను కోరుకుంటున్నానని తెలిపారు. కేన్సర్ రహిత కోవూరు కార్యక్రమంలో భాగంగా కోవూరు నియోజకవర్గంలో విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కేన్సర్ స్క్రీనింగ్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రాథమిక దశలో గుర్తిస్తే కేన్సర్ వ్యాధిని నయం చేసుకోవచ్చన్నారు. 35 సంవత్సరాలు పై బడ్డ మహిళలు తప్పనిసరిగా కేన్సర్ స్క్రీనింగ్ చేయించు కోవాలని విజ్ఞప్తి చేశారు. కేన్సర్ ఉన్నట్టు నిర్ధారణ అయితే తిరుపతిలోని స్విమ్స్ హాస్పిటల్ లో టిటిడి వారి ప్రాణదాన ట్రస్ట్ ద్వారా ఉచితంగా వైద్య సదుపాయాలు పొందవచ్చని తెలిపారు. కార్యక్రమంలో డిపిఒ సుస్మిత రెడ్డి, ఎంపిడిఒ శ్రీహరి, జెడ్‌పిటిసి తుమ్మల పార్వతి, టిడిపి కోవూరు మండల అధ్యక్షులు ఇంతా మల్లారెడ్డి, జెట్టి రాజగోపాల్ రెడ్డి, తిరుమూరు అశోక్ రెడ్డి, మైనారిటి నేత షేక్ జమీర్, టీడీపీ నాయకులు సూరిశెట్టి శ్రీనివాసులు, జీవి నాగరాజు, జనసేన నాయకులు పాల్గొన్నారు.

పరీక్ష చేస్తున్న డాక్టర్

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి దిశలో ఎన్నో అడుగులు వేసిందని వందరోజుల పాలనలో ప్రజల సంతోషంగా ఉన్నారని ఎంపీపీ కేతా వేణుగోపాల్ రెడ్డి అన్నారు. గురువారం రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు ఆనం రామనారాయణ రెడ్డి సూచనల మేరకు ఆత్మకూరు రూరల్ మండలం చెర్లో యడవల్లి గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంచి స్టిక్కర్లను అంటించారు. అనంతరం జరిగిన సభలో ఎంపీపీ కేతా వేణుగోపాల్ రెడ్డి, చెర్లోయడవల్లి మాజీ సర్పంచ్ కేతా విజయభాస్కర్ రెడ్డి, ఎంపిడిఒ ఐజాక్ ప్రవీణ్‌లు మాట్లాడారు. ఈ ప్రభుత్వం వచ్చిన వంద రోజులలో ప్రవేశపెట్టిన వివిధ పథకాల గురించి వివరించారు. వృద్ధాప్య పెన్షన్‌లు పెంచడం ఈ ప్రభుత్వం వల్లనే సాధ్యమైందని తెలిపారు. మెగా డిఎస్‌సి ద్వారా 16437 పోస్టులు భర్తీ చేయనున్నారు. పేదవారి ఆకలి తీర్చే అన్న క్యాంటీన్ ఏర్పాటు, రైతులను ఇబ్బందులకు గురిచేసే లాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేయడం వంటి ప్రజోపయోగ కార్యక్రమాలు ఈ ప్రభుత్వం చేపట్టిందని తెలిపారు. కార్యక్రమంలో చెర్లో యడవల్లి సర్పంచ్ చేరెడ్డి ప్రభావతమ్మ, రావులకొల్లు మాజీ సర్పంచ్ రామిరెడ్డి మోహన్ రెడ్డి, ఎన్ఆర్ఈజీఎస్ ఏ.పీ.ఓ.శిరీష, ఐ.సి.డి.ఎస్. సూపర్వైజర్ నారాయణమ్మ, అగ్రికల్చర్ ఏ.వో కిషోర్ బాబు, వివిధ శాఖల అధికారులు, సచివాలయం సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గర్భిణులకు సీమంతాలు చేశారు.

కరపత్రాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటండి

ప్రజాశక్తి-మర్రిపాడు

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని పొగాకు వేలం నిర్వహణ అధికారి జి.రాజశేఖర్ పిలుపునిచ్చారు. డీసీ పల్లి పొగాకు బోర్డు పరిధిలోని తురకపల్లి గ్రామంలో స్వచ్ఛతా హై సేవా 2024 భాగంగా ఏక్ పేడ్ మా కే నామ్ కార్యక్రమాన్ని పొగాకు బోర్డు వేలం నిర్వహణ అధికారి జి.రాజశేఖర్, దుత్తలూరు తహశీల్దార్ నాగరాజు నిర్వహించారు .ఈ కార్యక్రమంలో పొగాకు బోర్డు వేలం నిర్వహణ అధికారి జి.రాజశేఖర్ మట్లాడుతూ ప్రధాన మంత్రి పిలుపు మేరకు గాంధీ జయంతిని పురస్కరించుకొని సెప్టెంబర్17 నుంచి అక్టోబర్2 వరకు స్వచ్ఛతా హైసేవను నిర్వహిస్తున్నామన్నారు.దీనిలో బాగంగా డిసి పల్లి పొగాకు బోర్డులో ప్రతి ఒక్కరూ-అమ్మ పేరుతో ఒక మొక్క నాటాలన్నారు.మొక్కలు పెంచడం వలన కలిగే ఉపయోగాలను తెలియజేశారు.దుత్తలూరు మండల రెవెన్యూ అధికారి నాగరాజు మాట్లాడుతూ మహాత్మా గాంధీ ఆశయాలకు అనుగుణ ంగా ప్రతి ఒక్కరూ కలసి పనిచేయాలన్నారు. అప్పుడే గ్రామాలు అభివృద్ధి చెందుతా యని, ప్రతి పొగాకు రైతు, వారికి ఉన్న పొలంలో మొక్కలను పెంచాలని అప్పుడే కాలుష్యం తగ్గి ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉంటారన్నారు. అనంతరం రైతులకు నేరేడు, తెల్ల మద్ది, టేకు, ఎర్ర చందనం, మొక్కలను ఉచితంగా అందజేసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో బోర్డు సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

పర్యాటకాభివృద్ధికి తొలి అడుగులు

ప్రజాశక్తి-విడవలూరు

కోవూరు నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలను పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు సహకరించాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి రాష్ట్ర పర్యాటక శాఖమంత్రి కందుల దుర్గేష్ దృష్టికి తీసుకువెళ్లారు. వెంకటగిరి పోలేరమ్మ జాతరకు విచ్చేసిన మంత్రిని.. వెంకటగిరిలోని తెలుగుగంగ గెస్ట్ హౌస్‌లో మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి .. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి తో కలిసి వివిధ అంశాలపై ఆయనకు వినతిపత్రం అందించారు. కనిగిరి రిజర్వాయర్ సమీపంలోని ప్రభుత్వ భూమిని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని మంత్రి కందుల దుర్గేష్ కి విన్నవించారు.

అదేవిధంగా ఇందుకూరుపేటలో ఉన్న మైపాడు బీచ్ నుంచి కొత్త కోడూరు వరకు రహదారిని అభివృద్ధి చేయాలని కోరారు. దీని ద్వారా రెండు ప్రాంతాల మధ్య పర్యాటకం అభివృద్ధి చెందుతుందని ఆమె వివరించారు. ఎమ్మెల్యే వినతులపై సానుకూలంగా స్పందించిన మంత్రి.. ఆయా ప్రాంతాలను పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

బ్లూటూత్ మైక్ సెట్ వితరణ

ప్రజాశక్తి-ఉదయగిరి

పుల్లాయపల్లి ప్రాథమికోన్నత పాఠశాల గ్రామానికి చెందిన కల్లూరు మోహన్ రెడ్డి కి ప్రధానోపాధ్యాయులు గాజులపల్లి సుబ్బారెడ్డి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన గురువారం మాట్లాడుతూ కల్లూరు మోహన్ రెడ్డి పుల్లాయపల్లి ప్రాథమికోన్నత పాఠశాలకు10 వేల రూపాయలు విలువచేసే పోర్టబుల్ బ్లూటూత్ మైక్ సెట్ ని బహూకరించారన్నారు. గతంలో పూర్వ విద్యార్థులు ఒక ప్రింటర్ ని బహూకరించారని. రిటైర్డ్ ఉపాధ్యాయులు రత్నం విద్యార్థులకు ఐడి కార్డులు అలాగే నవోదయ మెటీరియల్ పంపిణీ చేశారు. ఇదేవిధంగా గ్రామస్తులు భవిష్యత్తులో పాఠశాలకు మరింత చేయూతనివ్వాలని కోరారు. గ్రామస్తుల సహకారంతో పాఠశాలని మోడల్ పాఠశాలగా తీర్చిదిద్దుతామని ప్రధానో పాధ్యాయులు ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో బోడబండ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.కె ఖాదర్ బాషా, ఉపాధ్యాయులు ప్రశాంతకుమారి, విద్యార్థులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు పంపిణీ

ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్

:జూనియర్ ఎన్టీఆర్ నటించిన దేవర సినిమా విడుదల సందర్భంగా టీమ్ తారక్ ట్రస్ట్ సౌజన్యంతో ఐక్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలంలోని పలు ప్రాంతాలకు చెందిన నిస్సాయ స్థితిలో ఉన్న మూడు కుటుంబాలకు నాణ్యమైన బియ్యం,నిత్యావసర సరుకులు,పండ్లు మొదలగునవి అందజేశారు.అనంతరం ఎన్టీఆర్ వీరాభిమాని ఐక్య ఫౌండేషన్ చైర్మన్ పయ్యావుల రామకృష్ణ చౌదరి మాట్లాడుతూ ఎన్టీఆర్ అన్న స్ఫూర్తితో ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం శుభ పరిణాయమన్నారు.

దేవర సినిమా ఘన విజయం సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని అన్నారు. కార్యక్రమంలో శాఖమూరి జయంత్, నవీన్, మహాత్మ, చందు, సుబ్బరాయుడు అభిమానులు పాల్గొన్నారు.

నీటి సరఫరాలో అంతరాయం లేకుండా చేయండి

ప్రజాశక్తి-కావలి

కావలి పురపాలక సంఘం పరిధిలోని28 సచివాలయాలకు సంబంధించిన ఇంజినీరింగ్ విభాగం, ఏమినిటీస్ సెక్రటరీలతో గురువారం మున్సిపల్ కమిషనర్ ఛాంబర్లో రివ్యూ మీటింగ్ నిర్వహించారు.ఈ సమావేశంలో 40 వార్డులకు సంబంధించిన నీటి సరఫరాకు ఎలాంటి అంతరాయం లేకుండా చూడాలని ఆదేశించారు.10 వార్డులో దోమల నియంత్రణకు మురుగు కాలువలలో మలాతియాన్ ను పిచికారీ చేయించారు.

విలేకరి శ్రావణ్ కుమార్ పై గుర్తు తెలియని దుండగులు దాడి

ప్రజాశక్తి-కావలి

విలేకరి దామెర్ల శ్రావణ్‌కుమార్ ను కావలి పట్టణ శివార్లలో ద్విచక్రవాహనం పై వెళుతుండగా గురువారం మధ్యాహ్నం గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేసి తీవ్రంగా కొట్టారు.దాడిలో గాయపడిన శ్రావణ్ కుమార్ కావలి ఏరియా హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. ఒకటో పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు. దామెర్ల శ్రావణ్ కుమార్‌ను మాజీ ఎం. ఎల్.ఏ. రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఎన్నికలు అయిపోయి3 నెలలు అవుతుంటే, ఇప్పుడు ఇలా ఒక విలేకరి మీద దాడి చేయడం గర్హనీయమన్నారు. డిఎస్‌పి. ఈ విషయమై దృష్టి పెట్టి, దాడి చేసిన దుండగులను తక్షణం అరెస్ట్ చేసి, శ్రావణ్ కుమార్‌కు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

పార్వతమ్మకు నివాళి అర్పిస్తున్న దృశ్యం

మాగుంట పార్వతమ్మ సేవలు అమూల్యం

ప్రజాశక్తి-కావలి:కావలి నియోజక వర్గానికి కీర్తిశేషులు మాగుంట పార్వతమ్మ చేసిన సేవలు అమూల్యమని, మాజీ ఎంఎల్‌ఏ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం అయన నివాసంలో మాగుంట పార్వతమ్మ చిత్రపటానికి పూల మాలేసి, ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కావలిలో ట్రంక్ రోడ్డు విస్తరణ, ఉదయగిరి బ్రిడ్జి నిర్మాణం, సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నిర్మాణం, పెద్దపవని రోడ్డు బ్రిడ్జి, జవహర్ భారతి కళాశాల నుండి, వరద కాలువ నిర్మాణం. వెంగలరావు నగర్లో సి సి రోడ్లు నిర్మాణం కూడా చేయించారని తెలిపారు. ఇన్ని పనులు చేసిన మాగుంట పార్వతమ్మ మతి, కావలి ప్రజలకు తీరని లోటన్నారు.ప్రస్తుతం నిర్మిస్తున్న ట్రంక్ రోడ్డుకు మాగుంట పార్వతమ్మ పేరు పెడతామని ప్రస్తుత ఎం. ఎల్. ఏ. దగ్గుమాటి వెంకట కృష్ణా రెడ్డి అనడాన్ని తాము కూడా స్వాగతిస్తున్నామని రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో వైసీపీనాయకులు పాల్గొన్నారు.

నైతికతే నిజమైన స్వేచ్ఛ

ప్రజాశక్తి-కావలి:ప్రపంచ శాంతి ధర్మపరిరక్షణ ధ్యేయంతో "జమాయతే ఇస్లామి ఇ హింద్ " జాతీయ సంస్థ పిలుపుమేరకు సెప్టెంబర్ ఒకటి నుంచి వివిధ పాఠశాలలు , కళాశాలలు , వీధి కూడళ్లు,సంస్థలతో నిర్వహిస్తూ వస్తున్న " నైతికతే నిజమైన స్వేచ్ఛ " అంశంపై గురువారం సదస్సు నిర్వహించారు. ఈ సదస్సు కావలి జవహర్ భారతి జూనియర్ కాలేజీ లో ప్రిన్సిపల్ సన్నీ శామ్యూల్ అధ్యక్షతన విజయవంతంగా జరిగింది. ఎంతోముదావహమని జమాయతే ఇస్లామి ఇ హింద్ స్థానిక కన్వీనర్ , షేక్ . ఫాతిమా తెలిపారు. సదస్సుకు ముఖ్య అతిథిగా కావలి రెండవ పట్టణ ఎస్ .ఐ. గౌస్ భాషా హాజరై,నేరాలు - శిక్షలు - సెక్షన్స్ పై అవగాహన కలిగిస్తూ నైతికతను కోల్పోనంత వరకు ప్రతి ఒక్కరికీ స్వేచ్ఛ పరిరక్షింప బడుతుందనిపేర్కొన్నారు .ముఖ్య వక్తగా వచ్చిన చాకలకొండ . శారద మాట్లాడుతూ విద్యార్థులు నవసమాజ నిర్మాతలుగా ఎదగాలంటే బాల్యం ,కౌమారం ,యవ్వన దశల్లోనీతి ,నిజాయతీ, ధర్మం, చిత్తశుద్ధి లతో జీవిత లక్ష్యం ఏర్పరచుకుని , ఆ వైపు ప్రగతి మార్గాన పయనించాలన్నారు. సదస్సును షేక్ ఫాతిమా నడిపిం చారు .సదస్సులో కార్యకర్తలు హబీబా , షకీలా , ఆయేషా ,షాహీనా ,హుమారా తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న దృశ్యం

తహశీల్దార్ కార్యాలయం ఎదుట రైతు ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి-విడవలూరు: మండల పరిధిలోని చౌక చర్ల గ్రామానికి చెందిన నిక్కుదల నాగార్జున అనూష దంపతులు వారి ముగ్గురు పిల్లలతో గురువారం విడవలూరు తహశీల్దార్ కార్యాలయం ఎదుట తమకు న్యాయం జరగకపోతే ఆత్మహత్యాయత్నం చేసుకుంటామని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విలేకరులతో నాగార్జున మాట్లాడుతూ వారి తాత ముత్తాతల నుంచి వస్తున్న పొలం కాగితాలను తారుమారు చేసి వేరొకరిపై అడంగల్ మార్చి చూపిస్తున్నారన్నారు. అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నా ఫలితం శూన్యమన్నారు. తమకు న్యాయం జరగకపోతే తహశీల్దార్ కార్యాలయం ముందు ఆత్మహత్యాయత్నం చేసుకునేందుకు సిద్ధంగా ఉన్నామని కుటుంబ సభ్యులతో వచ్చి ఉన్నామన్నారు. ఈ పొలానికి సంబంధించిన అన్ని పత్రాలు తమ వద్ద ఉన్నాయని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నియోజకవర్గ శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పెద్ద మనసుతో తమకు న్యాయం చేయాలని కోరారు.

బెల్ట్ షాపుతో బెంబేలు

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాళెం: నగర పంచాయతీలో తొమ్మిదో వార్డులో ఉన్న బెల్ట్ షాప్ తో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వ మద్యం దుకాణానికి సమీపంలో బెల్ట్ షాపు ఉండడంతో నిత్యం మందుబాబులతో రద్దీగా ఉన్న కారణంగా ఆ ప్రాంతంలోని మహిళలు స్థానికులు బెంబేలెత్తుతున్నారు. దీనిపై 9వ వార్డు కౌన్సిలర్ యరటపల్లి శివకుమార్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డులో గత కొంతకాలంగా సమస్యలు పేరుకుపోయాయి అన్నారు. ప్రభుత్వ మద్యం దుకాణం సమీపంలో ఓ వ్యక్తి బెల్ట్ షాప్ నిర్వహిస్తున్న అధికారులు కనీసం చర్యలు తీసుకోలేదని మండిపడ్డారు . పలు సందర్భాలలో నగర పంచాయతీ సిబ్బందికి ఎక్సైజ్ అధికారులకు సమస్యను తెలియజేసిన పట్టించుకునే నాధుడే లేకుండా పోయాడని అన్నారు. మందు బాబులు బెల్ట్ షాపులో మద్యం కొనుగోలు చేసి సమీపంలోనే మద్యం సేవించి ప్లాస్టిక్ గ్లాసులను మందు బాటిల్లను కాలువలో పడవేయడం పరిపాటి అయిపోయిందన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలతో సైడ్ కాలువ నిండిపోవడంతో మురుకు నీరు రోడ్డుపై ప్రవహిస్తూ స్థానికులు ఇబ్బంది పడుతున్నారని ఆయన వెల్లడించారు. రోడ్డుపై మురికి నీరు వస్తుండడంతో అటుగా వచ్చేవారు దుర్గంధం భరించలేకుండా పోతున్నారన్నారు. అంతేకాకుండా వార్డులో దోమల బెడద తీవ్రంగా పెరిగిపోతోందన్నారు. ఇకనైనా నగర పంచాయతీ అధికారులు, ఎక్సైజ్ శాఖ స్పందించి బెల్ట్ షాప్ నిర్వహణపై చర్యలు తీసుకొని ప్రత్యేక పారిశుధ్య పనులు చేపట్టాలని కౌన్సిలర్ శివకుమార్ రెడ్డి డిమాండ్ చేశారు.

విజేతలకు బహుమతులు

ప్రజాశక్తి-ఉదయగిరి:ఆల్తూరిరామి రెడ్డి ప్రభుత్వ ఉన్నత పాఠశాల జూనియర్ కళాశాలలో జమాతే ఇస్లామి హింద్ ఉదయగిరి శాఖ మహిళా విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గురువారం జమాతే ఇస్లామి హింద్ విభాగం నెలపాటు జరిగిన నైతికతే నిజమైన స్వేచ్ఛ ఉద్యమంలో భాగంగా స్వేచ్ఛ పేరుతో మోసపోవద్దు అనే నినాదంతో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అందులో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీల్లో విజేత అయిన వారికి బహుమతుల ప్రదానం చేశారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా డాక్టర్ అఖిల్ పీడియాట్రిషియన్ హాజ రయ్యారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఇస్మాయిల్, స్థానిక మహిళా విభాగ అధ్యక్షురాలు ఆసియా, కార్యక్రమ నిర్వాహకురాలు అల్సానియా కార్యకర్తలు పాల్గొన్నారు.

నోట్ పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి-కావలి:సంయుక్త సేవా సంస్థ ద్వారా ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు ఆటోడ్రైవర్ సురేంద్ర ఆధ్వర్యంలో దాతలు నేలపాటి.వెంకట రమేష్, సంయుక్త సేవా సంస్థ సభ్యుల సహకారంతో గురువారం విజయ వాడ ముంపు ప్రాంతాలైన అజిత్ సింగన్న నగర్‌లోని ఎం.కె.బి. ఎం.సి ఎలిమెంటరీ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో 300 మంది విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. సందర్భంగా పాఠశాలలప్ర ధానోపాధ్యాయులు ఇమామ్, హనుమంత రావు మాట్లాడుతూ ఇటీవల విజయవాడలో కురిసిన వర్షాలకు ఈ ప్రాంతాలు జలమయం కావడం జరిగిందని తెలిపారు. వరద బాధితులకు సేవలందించడం కోసం సహాయం అందజేసిన దాతలందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ ఉన్నామని తెలిపారు.

ఇంటి స్థలం ఆక్రమించారని ఫిర్యాదు

ప్రజాశక్తి-ఉదయగిరి :పట్టణంలోని స్టేట్ పేట్ సమీపంలో గల సర్వే నెంబర్ 1281 లోని ప్లాట్ నెంబర్ 35/1 లో ఉన్న రెండున్నర సెంట్లు నివాస స్థలాన్ని ఆక్రమించారని గురువారం స్థానిక తహశీల్దార్ సుభద్రకు గడ్డం వెంకటయ్య తన కుటుంబ సభ్యులతో కలిసి ఫిర్యాదు చేశారు. పట్టణానికి చెందిన దుగ్గిన పోయిన వెంకటేశ్వర్లు ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నారని ఆయన వాపోయారు. అడ్డుకునేందుకు ప్రయత్నించగా తమపై దౌర్జన్యం చేస్తున్నారని వివరించారు. స్పందించిన తహశీల్దారు వెంటనే చేపడుతున్న నిర్మాణాలను ఆపాలని విఆర్ఒ వెంకటేశ్వర్లు ఆదేశించారు.

వాటర్ ప్లాంట్ రిపేరుకు విరాళం

ప్రజాశక్తి-కావలి:కావలి వైకుంతపురం మున్సిపల్ ప్రాథ పాఠశాలలో మరమ్మతులకు గురైన వాటర్ ప్లాంట్ ను, పాఠశాల చైర్మన్ మేఘమాల, సభ్యులు సత్యనారాయణ మొదలైన వారి చొరవతో మల్లి రాము అనే దాతను సంప్రదించారు. వారు తన సొంత నిధులు రూ.20వేలతో రిపేరుచేయించుటకు అంగీకరించి, గురువారం ఆ సొమ్మును యాజమాన్య కమిటీ చైర్మన్, పాఠశాల ఉపాధ్యాయులు తల్లిదండ్రులు సమక్షం లో వాటర్ ప్లాంట్ మెకానిక్ శివారెడ్డికి అందజేశారు.

గర్భిణులకు సీమంతాలు

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాళెం:పట్టణంలోని ఖాజా నగర్ 6వ వార్డులోని అంగన్‌వాడీ పౌష్టికాహార మాసోత్సవాలు అంగన్వాడీ కార్యకర్తలు పద్మలత, హబీబున్నీషా ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సూపర్వైజర్ శకుంతల, కో ఆప్షన్ నెంబర్ ఇర్షాద్, మాజీ ఎంపిటిసి పర్వీన్ పాల్గొని గర్భిణులకు సీమంతం చేసి చిన్నారు లకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు రక్తహీనతకు గురి కాకుండా ఉండేందుకు ప్రతిరోజు పౌష్టికాహారాన్ని అందిస్తున్నా మన్నారు.పిల్లలకు బలామతం పాలను ఇస్తున్నామని తెలిపారు. .కార్యక్రమంలో మహిళా పోలీస్ సుమలత, సుస్మిత, అంగన్వాడి కార్యకర్తలు రాజమ్మ, ప్రమీల, మాధవి, ఫైరోజ్, తదితరులు పాల్గొన్నారు.

సోమశిల ఉత్తర కాలువకు నీరు విడుదల

ప్రజాశక్తి-అనంతసాగరం:సోమశిల ప్రాజెక్ట్ నుండి ఉత్తర కాలువ కు నీటి విడుదల ద్వారా జిల్లాలోని రైతాంగం వెతలు తీర నున్నాయని రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి పేర్కొన్నారు.గురువారం సాయంత్రం సోమశిల గ్రామస్తుల హర్షాతిరేకలు మధ్య మంత్రి సోమశిల ప్రాజెక్ట్ నుండి ఉత్తర కాలువ కు నీరు విడుదల చేశారు. తొలుత పెంచలకోనలోని పెనుశుల లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకున్న అనంతరం నేరుగా సోమశిల ప్రాజెక్ట్ కు చేరుకుని, పంపు హౌస్ వద్ద పూజలు నిర్వహించి ఉత్తర కాలువ కు నీరు అందించే స్విచ్ ఆన్ చేశారు. అనంతరం మంత్రి రామ నారాయణ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ, ఆత్మకూరు , ఉదయగిరి, కావలి నియోజకవర్గ రైతులకు సాగునీటితో పాటు త్రాగునీటితో ప్రజల దాహార్తిని తీర్చే%శీ%దుకు ఉత్తర కాలువ కు నీరు విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.జిల్లా రైతాంగ సమస్యలను తాను, తన సహచర మంత్రివర్యులు పొంగూరు నారాయణ తో కలసి ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేసిన మీదట, తక్షణమే స్పందించిన ముఖ్యమంత్రి జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఇతర అధికారులతో మాట్లాడి నీటి విడుదలకు ఆదేశాలు ఇచ్చారన్నారు. ప్రస్తుతం సోమశిల ప్రాజెక్టు లో 53.5 టి యం సి ల నీరు నిల్వ ఉందని, ఇన్ ఫ్లో 20 వేల క్యూసెక్కుల నీరు వస్తుందన్నారు. ప్రస్తుతం ఉత్తర కాలువ ద్వారా 200 క్యూసెక్కుల నీరు విడుదల చేసామని, నీటి పరిమాణాన్ని బట్టి, కాలువ కెపాసిటీ మేరకు పెంచుతామన్నారు. అదేవిధంగా గతంలో వచ్చిన వరదలకు అమ్మవారి ఆలయం మునిగిపోయి కలత చెందిన ఈ ప్రాంత ప్రజల కోరిక మేరకు 12 కోట్ల దేవాదాయ శాఖ నిధులతో సోమేశ్వరాలయాన్ని పున్ణ నిర్మాణం చేస్తామన్నారు. హిందూ ధర్మాన్ని కాపాడే విధంగా, ఆగమ శాస్త్ర నియమానుసారం ఈ దేవాలయ నిర్మాణం జరుగుతుందన్నారు. అదేవిధంగా సోమశిల ప్రాజెక్టు పరిధిలో ఎకోటూరిజం ప్రాజెక్టు అభివద్ధి చేసేందుకుగాను ప్రణాళికలు రూపొందిస్తున్నా మన్నారు. ఎకోటూరిజం ద్వారా ఈ ప్రాంత యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కలుగుతాయన్నారు.